KUMAR'S HERTONE REGD HERBAL HAIR TONIC COOLS & REFRESHES
KUMAR INDUSTRIES BEZWADA

కుమార్స్ హెర్‌టోన్
(రిజిష్టర్డు)
వనమూలికల తలనూనె. సుకుమారమైన సువాసనతో నొప్పారునది. శిరస్సును చల్లబఱచి, హాయి కలుగజేయును. శిరోజములను నల్లగా, నిడివిగా, దట్టముగా పెంచును.
కుమార్ ఇండస్ట్రీస్, గాంధీనగరం, బెజవాడ.
ఏజంట్లు: ఆర్. యస్. రాజన్, 43, బందరువీధి, మద్రాసు.

Reg. No. 1118. విడిపత్రిక ఒక అణా.

# ఆంధ్రపత్రిక

316473
Founder: K. NAGESWARA ROW
VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, THURSDAY, 24-5-1945 No. 44

లోకప్రసిద్ధి పొందిన పి. వి. రాజన్ అండ్ కంపెనీవారి శ్రేష్ఠమైన మదరాసు నశ్యం R. S. సుగంధ ముక్కుపొడి.
అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుడు.
తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెనీ, అర్కోణం Arkonam, N. A. Dt

# "చర్చిల్ అనుసరింపదలచిన పద్ధతి ఫాసిస్టు పద్ధతే!"

## బ్రిటిష్ ఉపప్రధాని అట్లీ ప్రకటన

## సంకీర్ణ మంత్రివర్గానికి స్వస్తి: జులై ప్రారంభంలో కొత్త ఎన్నికలు

### కలిసి పనిచేయడానికి అనువైన పరిస్థితులు గతించినవని చర్చిల్

లండన్, మే 22: "మనమింకపైన కలసి కట్టుగా పనిచేయడానికి సహ్యమైన పరిస్థితులు గతించిపోయినవి," అని ప్రధాని చర్చిల్ కార్మిక పక్ష నాయకుడూ, బ్రిటిషు మంత్రివర్గంలో ఉపప్రధానిఅయిన క్లీమెంట్ అట్లీకి ఈ రాత్రి ఒక ఉత్తరము ద్వారా తెలియ జేశాడు. బ్రిటిష్ పార్లమెంటు ఎప్పుడు రద్దవుతుందో, ఎన్నికలు ఎప్పుడు జరుగుతవో తెలియజేసే సూచన ఏదీ ఈ ఉత్తరంలో కనిపించడంలేదు.

### ఫాసిస్టు పద్ధతి

జపానుకూడా ఓడిపోయేవరకూ బ్రిటనులో మిశ్రమమంత్రి వర్గమే పనిచేయడం మంచిదని ప్రధాని చేసిన సూచనను నిరాకరిస్తూ క్లీమెంట్ అట్లీ వ్రాసిన లేఖకు సమాధానంగా చర్చిల్ పై సందేశాన్ని అందజేశాడు. ఇప్పటికి పదేళ్లనుండి పనిచేస్తున్న బ్రిటిషు పార్లమెంటు కాలపరిమితిని మరికొంత పొడుగించడం అవసరమో లేదో ప్రజాభిప్రాయం (రిఫరెండం)ద్వారా తెలుసుకోవడం ఉచితమని కూడా ప్రధాని చర్చిలు సూచించాడు. ఈ సూచనను కూడా క్లీమెంటు అట్లీ తోసివేశాడు.

ప్రజాభిప్రాయం ద్వారా ఈ అంశాన్ని తేల్చాలనే పద్ధతి ఫాసిస్టు పద్ధతేనని అట్లీ తేల్చివేశాడు.

### భారత సమస్య

పార్లమెంటు ఎన్నికలు జులై మాసారంభంలో జరిగినట్లయితే, భారత దేశ విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం అవలంబించవలసిన విధాన భవిష్యత్తును తీవ్ర తర్జనభర్జనకు గురిజేసి, ఒకస్వరూపానికి తీసుకురాక తప్పదని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఫ్రేజర్ వైటన్ తెలియజేస్తున్నాడు. ప్రస్తుత మిశ్రమ మంత్రివర్గం రద్దుకాబోతున్నదనే సూచన వల్లనే ఇక్కడ ఆవేశ భరితమైన ఎన్నికల ప్రచార వాతావరణం ఏర్పడింది.

యూరపుయుద్ధం సమాప్తమయేవరకూ పనిచేసిన బ్రిటిష్ మిశ్రమ మంత్రివర్గం ఇక రెండు, మూడురోజులలో రద్దుకాబోతున్నది. కామన్సుసభ్యులు వచ్చేమంగళవారంనాడు తిరిగి సమావేశం కాబోతున్నారు. బ్రిటిష్ ప్రధాని ఆనాటికే తాత్కాలిక కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చునని విషయజ్ఞులైన రాజకీయవర్గాలవారు, అట్లీకి చర్చిల్ ఇచ్చిన సమాధానాన్ని పరిశీలించి అన్వయం చెబుతున్నారు.

బ్రిటిష్ పార్లమెంటును రద్దుజేయడానికి ఈ రోజే (మే 23) తొలి చర్యలు జరగవచ్చుననీ, మిశ్రమ మంత్రివర్గం విచ్ఛిన్నంకాగానే, ప్రధాని చర్చిల్ చక్రవర్తికి రాజీనామాను అందజేస్తాడనీ కూడా తెలుస్తున్నది.

కామన్సుసభలో ఇప్పటికీ ప్రముఖపక్షానికి నాయకుడు చర్చిలే కాబట్టి పార్లమెంటుఎన్నికలు జరిగేవరకూ పనిచేయడానికి కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందని చక్రవర్తి చర్చిల్‌ను కోరతాడని కూడా తెలుస్తున్నది.

## బ్రిటిష్‌ప్రధాని చర్చిల్ రాజీనామా

లండను, మే 23: బ్రిటిషు ప్రధాని విన్‌స్టన్ చర్చిలు తన ప్రధానమంత్రి పదవికి నేడు రాజీనామా ఇచ్చినాడు.

రాజుగారిని సందర్శించిన పిమ్మట చర్చిలు రాజీనామా ఇచ్చినట్లు డౌనింగు వీధినుంచి వెలువడిన అధికార ప్రకటన తెలుపుతూవుంది.

## కాంగ్రెసు సభ్యులు-కమ్యూనిష్టులు

### సహకారము సాధ్యమవుతుంది

కటకము, మే 21: కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు హరేకృష్ణ మెహతాబ్ ఈ మధ్యనే జయిలు నుంచి విడుదల అయి వచ్చినాడు. ఈ నాటి భారతీయ పరిస్థితులను గురించి అంతర్జాతీయ పరిస్థితులను గురించి ఇక్కడి కమ్యూనిష్టులతో చర్చించినాడు. రష్యన్ పద్ధతిని సమర్థిస్తూ దేశాలను కొల్లగొట్టడము కోసము జయించడములోనూ దేశాన్ని రక్షించడము కోసము ఉయించడములోనూ తేడాఉందనీ రష్యా సామ్రాజ్యాభివృద్ధిపద్ధతులను అవలంబించడము లేదనినీ చెప్పినారు.

కమ్యూనిష్టులకున్నూ కాంగ్రెసు వాదులకున్నూ జాతీయ విషయాల మీదనూ అంతర్జాతీయ విషయాల మీదనూ ఉన్న అభిప్రాయభేదాల నుంచి ఈ రెండు సంఘములున్నూ ఏకీభవించడానికి ఏ మాత్రమున్నూ సాధ్యముకాదని చెప్పినారు.

అట్లా అయినప్పటికిన్నీ పరస్పర వివాదములు పెట్టుకోక పోయేట్లయితే అన్యోన్యమూ సహకారము చేసుకోడానికి అవకాశము ఉంది.

వాషింగ్‌టన్‌లో 42 రాజ్యాల న్యాయశాస్త్రవేత్తలు సమావేశమై అంతర్జాతీయస్థానమును ఏర్పాటుచేయుటకు ప్లానులు తయారుచేయుచున్నారు.

## భారతదేశ యుద్ధకృషి

## అమెరికా అధ్యక్షుని ప్రశంస

### "జపాన్‌పైసాగింపవలసిన యుద్ధంలో సర్వబలసంపదనూ వినియోగించాలి"

వాషింగ్‌టను, మే 22: "ప్రపంచశాంతిరక్షణ చాలా పవిత్ర ధర్మం అని జపాన్ వారికి బోధింపవలెను. ఏ దేశమైనా తనంతట తాను శక్తికట్టి దౌర్జన్యంచేయుట మూలముగా ప్రపంచశాంతిని భంగపరచుటకు వీలులేదని జపాను గ్రహించేటట్లు చేయవలెను" అని అమెరికా అధ్యక్షులు ట్రూమన్ కాంగ్రెసుకు అరువుకవులు నివేదికను పంపుతూ ఇచ్చిన సందేశములో తెలియ జేసినారు.

"జపాన్‌ను జయించుటకు మన సర్వశక్తులనూ వినియోగించాలి" అని హెచ్చరిస్తూ వివిలా తెలిపినారు:

"1941 వ సంవత్సరం డిసెంబరులో జపానువారు పెరల్ హార్బరుపై దొంగచాటుగా దాడి జరిపి యుద్ధం ప్రారంభించినారు. తద్వారా శాంతిని భగ్నపరచినారు. యూరపులో ఒకవైపున జర్మనీతో యుద్ధం చేస్తూ వుండి కూడా మిత్రరాజ్యాలు మరోవైపున సమీపప్రాంత రక్షణ స్థానముల నన్నింటిని ఆక్రమించుకో కలిగినాయి.

"ఇప్పుడు అమెరికా, ఇంగ్లాండు, బ్రిటిషు సామ్రాజ్య దేశాలు, హాలండు మున్నగు మిత్రరాజ్యాలన్నియూ ఏకమై జపానుపై దెబ్బకొట్టగలవు. చైనాసేనలు కూడా జపానును పారదోలుటకు సిద్ధంగా ఉన్నాయి.

[illegible] కాని, అరువు కవులు పద్ధతిప్రకారంగా యుద్ధసామగ్రులను సప్లయిచేయుటవల్లను వాపసు అరువు కవులు పద్ధతి ననుసరించి అనేక సరకులను [illegible] కార్యక్రమాన్ని [illegible] చేయుచున్నది.

1941 సం॥ మార్చి 11 వ తేదీ మొదలుకొని, 1945 మార్చి 31 వ తేదీ వరకు ఇండియాకు [illegible] 302 కోట్ల 30 లక్షల [illegible] సప్లయి చేయబడెను. [illegible] 49 కోట్ల [illegible] సప్లయి చేయబడెను.

[illegible] 461 కోట్ల [illegible] సప్లయిచేయబడెను. [illegible] అమెరికా, ఇంగ్లాండు [illegible]

(4 వ పేజీ చూడుడు)

## కొత్త అంతర్జాతీయ న్యాయస్థానము

### 15 గురు న్యాయమూర్తులు

శాన్‌ఫ్రాన్‌సిస్కో, మే 22: పనుకటి అంతర్జాతీయన్యాయస్థానమును రద్దుచేస్తూ దాని స్థానేపురో కొత్త న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయడానికి సంయుక్త రాజ్యాల సంఘం నేడు నిర్ణయించింది. పనుకటి కోర్టులో శత్రు రాజ్యాలు కూడా సభ్యత్వం కలిగిఉన్నవనీ, ప్రాత వాసనలు ఏవీ పనికిరావనీ సభ్యులందరూ అభిప్రాయ పడినందున, పాత కోర్టును గద్దు చేయ నిశ్చయించిరి.

ఈ కోర్టులో 15 మంది జడ్జీ లుంటారు. వీరు 9 సంవత్సరముల పర్యంతం ఈ పదవులలో ఉండవచ్చును. ఏ ఇద్దరు న్యాయమూర్తులూ ఒక జాతివారుగా ఉండరాదు. కోర్టు కార్యస్థానం హేగ్‌లోనే వుంటుంది.

## అగ్రరాజ్యాల వీటో అధికారం

### ఫ్రిస్కో సభలో చిన్నరాజ్యాల అధిక్షేపణ

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 22: ప్రపంచభద్రతా మండలియందు అమెరికా, ఇంగ్లండు, రష్యా, చైనా, ఫ్రాన్సు పెద్ద రాజ్యాలకు స్థిరమైన సభ్యత్వం వుంటుంది.

ఏదైనా అంతర్జాతీయ వివాదం సంభవించినప్పుడు ప్రపంచభద్రతా మండలివారు సైనిక చర్యల ద్వారా ప్రతిక్రియలేనైనా అట్టి వివాద పరిష్కారం జరుప వలెంచినప్పుడు, పై చెప్పిన అయిదు రాజ్యాలలో ఏ ఒక్క రాజ్యమైనను అట్టి చర్యలను జరుప కూడదని వాదించుచు ప్రపంచభద్రతా మండలి నిర్ణయమును త్రోసివేయవచ్చును. అట్టి వ్యతిరేకరణాధికారం పదరు అయిదు పెద్ద రాజ్యాలలో ఏ ఒక్క రాజ్యానికైనను ఉండవచ్చును.

యుద్ధ సంబంధమైన సైనిక చర్యలను జరుపుటకు నిశ్చయించినప్పుడు మాత్రమే గాక సామరస్యంగా వ్యవహారపరిష్కారం చేయబూనుకొనినప్పుడుకూడా అట్టి వ్యతిరేకరణాధికారం పదరు పెద్దరాజ్యాలలో ఏఒక్క రాజ్యానికైనా ఉండవలెనని ఒక తీర్మానం సాన్‌ఫ్రాన్సిస్కో సభయందు చర్చింపబడుచున్నది. పెద్దరాజ్యాలవారికి ఇట్టి విశేష విశేషాధికారము లుండడం చాలా అక్రమమని చిన్న రాజ్యాలవారందరూ ఏకమై పెద్ద రాజ్యాలవారిని అడ్డుకట్టవలెనని నిశ్చయించారు.

ఈ సభకు వచ్చిన బ్రిటిషు ప్రతినిధి వర్గమునకు నాయకుడైన యాన్డెన్ గారు వెళ్లిపోయిన తర్వాత వారిస్థానే నాయకుడుగా వ్యవహరిస్తున్న సర్ ఏ. లోగాన్ [illegible]

## ఉ॥ అమెరికాపై జపాను బెలూనుల ప్రయోగం

వాషింగ్టన్, మే 22: చిచ్చుబాంబులతో నింపబడిన మారగామి జపాను బెలూనులు యిటీవల కొన్ని మాసాలలో అప్పుడప్పుడు ఉత్తర అమెరికా పశ్చిమభాగం మీదికి ప్రయోగింపబడినవని సైనిక నౌకా శాఖల ప్రకటన తెలియజేస్తున్నది.

[illegible] కొన్ని బెలూనులు [illegible] కొన్ని ప్రాంతాలలో [illegible] చిచ్చుబాంబులు వేయనైనా జననష్టం కలుగలేదని యీ ప్రకటన తెలిపెను.

[illegible] ప్రజలు [illegible]

గాని చేయరాదని హెచ్చరింపబడెను.

కొన్ని చిన్నబాంబులు వేయగల యీ బెలూనులు 33 అడుగుల నడిమికొలత కలవై బూడిదరంగు లేదా తెలుపు లేదా [illegible] కొనిరు [illegible] తయారుచేయబడియున్నవి. వాటిని పట్టుకొనేవారు ఎవరూ ఉండకపోవడంచేతను వాటిపట్ల క్రమబద్ధం కాకపోవడంచేతను [illegible] ప్రధానంగా [illegible] అని ఎంచబడుచున్నది. ఈ బెలూనులు ఎక్కడ పడుతున్నాయనేసంగతి బయటపొక్కితే ఆసమాచారం శత్రువుకు [illegible] వచ్చునని వాటిని ప్రజలు చెరుపరాదని అధికారప్రకటన [illegible]. (రాయిటరు)

## టెలిఫోన్‌ద్వారా అట్లీకి చర్చిల్ సమాధానం

ఉపప్రధాని అట్లీ కార్మిక సమావేశంలో పాల్గొంటూ ప్రస్తుతం బ్లాక్‌పూల్ నగరంలో వున్నందున ప్రధాని అతనికి తన సమాధానాలను టెలిఫోనుద్వారా అందజేశాడు. సమిష్టి కార్యక్రమం సాగించడానికి సహ్యమైన పరిస్థితులు గతించిపోయినవన్నదె ఈ సమాధానంలోని సారాంశం. పార్లమెంటు ఎన్నికల విషయమై ప్రధాని చర్చిల్‌కూ, కార్మిక మంత్రులకు మధ్య ఇదే ఆఖరు ఉత్తర ప్రత్యుత్తరాలనీ, ఇకవివాద జరగదనీ తాను అభిప్రాయపడుతున్నట్లు ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు.

### ఎన్నికల ఫలితం జులై 27 వ తేదీన?

ఫ్రేజర్ వైటన్ ఇంకా ఇలాకూడా అభిప్రాయపడుచున్నాడు:

పార్లమెంటును రద్దు చేయడానికి ముందు మూడువారాల వ్యవధి ఇవ్వవలెను. ఎన్నికల ప్రచారానికి మరొక మూడువారాల గడువు పూర్తి అయితేనే గాని పోలింగ్ జరగదు. పోలింగు జులై 5-వ తేదీన జరగవచ్చు. ఎన్నికలు జరిగిన మూడు వారాలకు జులై 27 వ తేదీని ఫలితాలు తేలుతవి. పోలింగు తేదీకీ, ఫలితాల ప్రకటనకూ మధ్య వ్యవధిని [illegible] లెక్కపెట్టడానికి వినియోగిస్తారు.

పార్లమెంటు ఎన్నికలు శరదృతువులో జరపవలెనని అట్లీ కోరుతున్నాడు. ఇందుకు ప్రధాని చర్చిల్ ఇలా సమాధానం ఇచ్చాడు: "పార్లమెంటు ఎన్నికలు వాయిదా వేసేట్లయితే, ఇప్పటినుంచి అక్టోబరు వెళ్లేవరకూ మనం ప్రభుత్వం లోపలా, ప్రభుత్వానికి వెలుపలా కూడా ఎడతెరపి లేకుండా ఎన్నికల ప్రచారంలో

2 వ పేజీ చూడుడు

## ట్రీస్టీలో మిత్రసేనానులు

## ఇటలీని మిత్రరాజ్యంగా గుర్తించమని మార్షల్ టిటో

లండను, మే 23: బ్రిటిష్ అమెరికన్ సేనలు ఇసాంజో నదిని దాటి యుగస్లావియా వాంఛించుతూఉన్న ప్రదేశమును ప్రవేశించినవని తెలుస్తూఉన్నది. ఈ లోపున ట్రీస్టీలో పరిస్థితులు ఎలా వున్నవీ ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఫీల్డుమార్షలు అలెగ్జాండర్ జనరలు క్లార్కు అక్కడకు వెళ్లినారని రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలియ చేస్తున్నాడు. అలెగ్జాండరు సేనాని వెంట ఆయన ప్రధాన సైనికోద్యోగి వెళ్లినాడని రోమ్ రేడియో ప్రకటిస్తూంది.

ఫీల్డ్‌మార్షల్ అలెగ్జాండర్

### మిత్రసేనల సంచలనం

గొరిజియా పట్టణప్రాంతమున ఉన్న పర్వత స్థానముల అమెరికా సైనికదళములు ఆక్రమించినవని కూడా రోమ్ రేడియో తెలుపుతూ ఉన్నది.

ట్రీస్టీ ఉత్తరమునుంచి గార్జియాకు అయిదుమైళ్లు తూర్పుదిశగా బ్రిటిషు ఎనిమిదవ సైన్యం ఆక్రమించిందనీ, గార్జియాలోనికి అమెరికా సేనలు వచ్చి బ్రిటిషు [illegible] ప్రయాణమును బలపరచినవనీ జనరల్ క్లార్కు కార్యాలయ ప్రకటనవల్ల తెలుస్తూవున్నది.

"ఈ సమస్య ఎలాగా పరిష్కారమై తీరుతుంది. మిత్రదేశాలతో మేము ఒకేంబడికగా వస్తాము. కాని మా హక్కులను మాత్రం పట్టుదలతో పదిలపరుచుకుంటాం" అని మార్షల్ టిటో క్రోషియా ప్రధాన [illegible]

(2 వ పేజీ చూడుడు)

సంతానం తప్పక కలుగును
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం ఐన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరుసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7 మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డరును యీ క్రింది అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా, సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA, C. D. T. Post Box 34, DELHI.

నోటీసు

శ్రీ విజయనగరం ఎస్టేటు కోటిపల్లి గ్రామాలంకలు వేలం 1945వ సం॥ మే నెల 28,29,30 తేదీలలో ప్రకటించబడును.

(Sd) కే. ఎల్. అనంతరామన్,
ఐ.సి.ఎస్. ఎస్టేటు కలెక్టరు, విజయనగరము.

MACHINERY FOR SALE

70 H. P. National Cold starting
50 H. P. National Cold starting
51 H. P. National Cold starting.
8 H.R. Ruston Cold starting 52H.P.
6 H. R. Ruston 31 H. P. Cold starting.
5 H. R. 24 H. P. Ruston Cold starting.
4 H. R. 18 H. P. Cold starting.
32 H. P. C.C. Ruston Hot Bulb
22 H. P. Chain Crossley Cold starting.
6 M. 26 H. P. Hot Bulb Ruston.
5 M. Ruston Hot Bulb 20-10 Ft. English lathe hollow spindle
38 H. P. Blackstone Cold starting double fly wheel.

S. DORAISAMY & SONS.,
Machinery Merchants, Palakarai,
TRICHINOPOLY.
Grams:-Machinery. 'Phone: 13

విత్తనాలు - విత్తనాలు

పుష్కలమైన కనుగుణ్యమును దేశీయ, విదేశ విత్తనాలు సప్లయిచేయబడును.
వివరములకు :
FARMERS CORPORATION,
30/2, Baithakkanar Road,
Calcutta.

ఆరోగ్య మందిరము

దక్షిణాజిల్లాలవారి సహాయార్థము, మా వైద్యశాలను మద్రాసులో తిరిగి మే నెల 20 నుం॥ 43, హారిసురోడ్డు, మౌంట్‌రోడ్డునందు తెరచినారము. శ్రీ డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి. ఏ. యం. బి. సి. యం. భిషగ్రత్నగారి సలహాలను ఆ తేదీ నుండి ఇక్కడ పొందవచ్చును. సలహా పొందదలచినవారు, ఈ దిగువ ఎడ్రెసునకు ముందుగా జాబు వ్రాసి తెలుసుకొనవలెను.

ఆరోగ్యమందిరము,
నర్సుసు మైదానం-గవర్నరుపేట-బెజవాడ.

పుట్టు గ్రుడ్డికి తప్ప
సిల్వర్ ఐడ్రాప్సు (రిజిష్టర్డు)

అన్నిరకముల కంటిజబ్బులకును అద్భుతమగు మందు. కండ్లకలక, మైయోపియా కంటిలోపువ్వు, కరాటిటిస్, చత్వారము, మెద్యులా, వద్సులెంట్ మొదలైన వాటినన్నిటిని నూటికి నూరు నయముచేయును. సాధారణ పటుత్వము గలది చిన్నది రు. 2/4-లు, పెద్దది రు. 4/-. ప్రత్యేక పటుత్వముకలది రు. 10/-. పోస్టేజి అదనము. ప్రతిచోటను ఏజంట్లుకావలెను.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు : 2 (2-57)
J. GRANDSON & CO., (A. P.)
Head Office:—Amritsar.

Homeo-Bio
GLUCORINE
6X
Rgd

[illegible] శక్తివంతమైనది. ఫాస్ఫేట్ [illegible] అన్నియు చేర్చబడినవి.

అన్ని పాటు ప్యాకెట్లలో ప్రతిచోటను దొరకును.
సోల్ ఏజంట్లు:
శ్రీ ప్రసన్నా రాయణమూర్తి, [illegible]

అగ్రస్థానము నలంకరించి-
అందరిచేత అంగీకరించబడినవి.

★ కోలా
[illegible] తలనొప్పులను అపును. సీసా వెల రు. 0-13-0.

★ కోలా-ఆప్లా
మెదడును చల్లబరచి కేశలావణ్యమును పెంపొందించును. సీసా వెల రు. 1-6-0.

★ వినోలా
మనోల్లాసమును కలుగజేయు శ్రేష్ఠమైన సువాసన తల నూనె. సీసా వెల 2-8-0

★ రెబ్రా
[illegible] పరిశుభ్ర పండ్లపొడి. ప్యాకెట్ వెల రు. 0-2-0.

★ ఓజో
(అసలు కేశరంజని తైలము)
[illegible] సీసా వెల 0-5-6.

★ విటకో భృంగామలక తైలం
[illegible] సీసా వెల 1-4-0.

[illegible]

ది విజయా ట్రేడింగు కంపెనీ,
బెజవాడ.


# గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ త్రయోదశి 1945 సం॥ మే 24 గురువారం [illegible] రా 3-42 వి ఉ 8-52 వర్జ్యం ప 3-2 ము 4-48 వ.

శు॥ చతుర్దశి మే 25 శుక్రవారం [illegible] తె 5-24 స్వా ప 11-13 వర్జ్యం సా 5-24 ము 8-9 వ.




# ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ శు॥ త్రయోదశి గురువారము


## పార్లమెంటు ఎన్నికలు

మే 13 వ తేది బ్రిటిషు ప్రధాని చర్చిలు లండనునుంచి చేసిన రేడియో ప్రసంగంలో ఈ క్రింది విధంగా మాట్లాడాడు: "కష్టాలన్నీ గడిచి, మనం గట్టెక్కినామని నేటి రాత్రి నేను మీకు చెప్ప గలిగివుంటే, నా అయిదుసంవత్సరాల ఉద్యోగంనుంచి సంతోషంతో విరమించుకొనే వాణ్ణి. 'ఇంతవరకు చేసినదేమో చేశారు. ఇకనుంచి శలవు పుచ్చుకోండి' అని మీరు అనే పక్షంలో, నన్ను నమ్మండి! మనస్సులో ఏమాత్రం కొరత లేకుండా దూరంగా తొలిగి వుంటాను. అయితే నేను మీకొక హెచ్చరిక చేయక తప్పదు— ఏ దేండ్ల క్రిందటకూడా ఇదేవిధంగా హెచ్చరించాను—అదేమిటంటే, మన మింకా చేయవలసిన పని అనంతంగావున్నది. మానసికంగానూ దైహికంగానూ, మన మెంతో ప్రయత్నం ముందు చేయవలసివున్నాము. ఎన్నెన్నో త్యాగాలకు సంసిద్ధులమై వుండక తప్పదు." ఈ మాట లన్న తరువాత చర్చిలు ప్రధాని ఐరోపా ఖండంలోనూ, ఆసియాఖండంలోనూ తాము వహించవలసిన కార్యభారాలను విశ్లేషించి వర్ణించాడు.

చర్చిలు చతురుపాయశాలి గాని సామాన్య రాజకీయజ్ఞుడు కాడు. వాక్చాతుర్యంలో అతడికి సములు బహు కొద్దిమంది. తనకు అధికారంపైన వ్యామోహం లేదంటూనే పై మాటలలో ఎంత సూక్ష్మాతి సూక్ష్మంగా, ఎంత నర్మగర్భంగా తననే వరించమని ప్రజల నుద్బోధించుతున్నాడో విదితమౌతూనే వున్నది. 'ఐరోపాయుద్ధం ముగిసిందని మురిసిపోరాదు, దీనికంటె వేయిరెట్లు అధికమైన బాధ్యతలన్నీ ముందున్నవి. నా నాయకత్వంకింద మీరు యుద్ధంలో గెలిచారు. నేను తొలిగితే తక్కిన కార్యాలలో మీరు గట్టెక్కలేరు.' చర్చిల్ బ్రిటిషు ప్రజలకు చేసిన హెచ్చరికలో గర్భితంగా వున్న భావమిది. ఈ వుద్దేశం చూస్తేనే చర్చిల్ బ్రిటిషు పార్లమెంటు ఎన్నికలను ఇప్పట్లో జరపటానికి ఇష్టపడ లేదు. జర్మనీయుద్ధం సాధికారంగా ముగియడంతోటే పార్లమెంటును రద్దు జేయించుతానని లోగడ వాగ్దానంచేసిన బ్రిటిషు ప్రధాని జపాను యుద్ధం ముగిసే వరకు ప్రభుత్వంలో మార్పు ఆసవసరమని ప్రకటించడం విపరీతమనక తప్పదు. పార్లమెంటు ఎన్నికలు జరిగి పదేండ్లయింది. ఇంత [illegible] ఎన్నికలు [illegible]

స్వామ్య సంప్రదాయానికి విరుద్ధం. అమెరికా, సంయుక్తరాష్ట్ర ప్రజలు తమ దేశంలో ఎన్నికలుజరుపుకోటానికి జర్మనీ, జపాను యుద్ధాలు ముగిసేవరకు ఆగలేదు. అందుచేత, జర్మనీయుద్ధం ముగిసిన సమ్మటనైనా ఎన్నికలు జరపవలసిందని బ్రిటిషు కార్మికపక్షంవారు కోరిన కోర్కెలో అసంభావ్యమేమాత్రము లేదు. కాని, పార్లమెంటరీ సంప్రదాయాల [illegible] మాటకు అంతటి ముఖ్యవను ప్రకటించే బ్రిటిషు ప్రధానామాత్యుడు చర్చిలు 'రెఫరెండం' ద్వారా పార్లమెంటు ఎన్నికలు జరపవలసింది లేనిది తెలుసుకొందామని సూచించడం కంటె అభాసం వేరే వుండదు. ప్రజాస్వామ్యాల కన్నిటికీ రాచమార్గమైన బహిరంగపు ఎన్నికలను త్యజించి 'రెఫరెండం' ద్వారా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవటం హిట్లరుపద్ధతుల నుజ్జీవింపజేస్తుందని కార్మికపక్ష నాయకుడు అట్లీ అరమర లేకుండా అనేశాడు.

విజయగర్వంతో ఉప్పొంగుతున్న ఈ తరుణంలోనే ఎన్నికలు జరిపేట్టుంటే తనకూ, తనను బట్టి తన పార్టీవారికీ విజయం నిస్సంశయమన్న భావంతో తప్పితే, బ్రిటిషు కార్మికపక్షనాయకులు కోరినట్టు అక్టోబరునెలలో ఎన్నికలు జరపటానికి చర్చిలు అసమ్మతి చూపవలసిన పనిలేదు. ఫలమాత్రం వ్యవధి యిచ్చినప్పటికీ ఈ విజయోత్సాహం అంతరించి, తమ పక్షాని కెక్కడ దెబ్బతగులుతుందో అన్నభయమే కార్మికపక్షంవారి కోరికను చర్చిలు నిరాకరించేందుకు కారణమైంది.

జులైనెలలో ఎన్నికలు జరిగినప్పటికీ కార్మిక పక్షానికి విజయావకాశాలు లేకపోలేదు. ఐదుసంవత్సరములుగా కాన్సర్వేటివులతోబాటు కార్మికపక్షంవారుకూడా పట్టుదలతో యుద్ధం సాగించారు. యుద్ధప్రయత్నాలకు కార్మికమంత్రు లెంతెంతో కృషి చేశారు. అక్షరాజ్యాలను సంతృప్తిపరచే విషయంలో కాన్సర్వేటివులకున్న అపకీర్తి కార్మికపక్షం వారి కేనాడూ లేదు. దేశీయ వ్యవహారాల్లో కార్మికపక్షంవారి నిర్మాణ కార్యక్రమం ఆకర్షణీయమనటానికి సందేహంలేదు. విదేశాంగ వ్యవహారాల్లోకూడా రష్యాతో సఖ్యతను గురించిగాని, పాలస్టీను సమస్యను గురించిగాని బ్రిటిషు కార్మికనాయకులు ప్రకటించిన అభిప్రాయాలు బ్రిటిషు ప్రజాదరణను పొందగలవని చెప్పవచ్చు. వీటితోబాటు ఇండియా మొదలైన సామ్రాజ్య దేశాల స్వాతంత్ర్య, స్వయం నిర్ణయాధికారాలను స్పష్టంగా ప్రకటించేట్టయితే బ్రిటిషు కార్మికపక్షం యొక్క ఆశయాలు నిర్దుష్టమైనవిగనూ, ఆదరణీయములుగనూ భావించవచ్చు. ఇండియా విషయమై కార్మికపక్షం వారింతవరకు చేసిన వాగ్దానాలను, సానుభూతి ప్రకటనలను ఇప్పట్టున మరవరని నమ్ముతున్నాము.

### హరిజనబాలిక మానభంగం

[illegible], మే 22 : [illegible] హరిజన బాలిక [illegible] యీ కేసు [illegible] కమాల్‌పాషా [illegible]

## భారతదేశంలో జాతీయ ప్రభుత్వస్థాపన
### లాస్కీ సూచన

క్రిప్సు రాయబారం ఫలప్రదం కాకుండుటకు కారణాలు

బ్లాక్‌పూల్, మే 22 : పాకిస్తానువల్ల భారత సమస్య పరిష్కారం అవుతుందన్న అభిప్రాయం బ్రిటిష్‌ప్రభుత్వానికి ఎంతమాత్రమూ లేదనీ భారతదేశ ఐక్యతకు భంగం కలిగించే ఏ పద్ధతినీ ప్రభుత్వం అంగీకరించదనీ ఎమెరీ గతవారం తనతో అన్నట్లు ప్రొఫెసరు హెరాల్డ్ లాస్కీ ఇండియాలీగ్ సమావేశంలో మాట్లాడుచూ అన్నాడు.

ఈ సంగతి భారతప్రతినిధులకు తెలిపారా అని లాస్కీ ఎమెరీని అడిగితే, అది చాలా కష్టమనీ అంచేత తెలపలేదనీ ఎమెరీ అన్నాడట.

### ఎమెరీ ఖండన

పాకిస్తాను గురించి హెరాల్డ్ లాస్కీతో తానెన్నడూ అనలేదని ఎమెరీ రాయిటర్ విలేఖరితో సంభాషిస్తూ అన్నాడు. ఈ విషయంలో బ్రిటిష్‌ప్రభుత్వం విధానం ఎప్పుడూ కూడా 1942 ఏప్రిల్ నెలలో జరిగిన ప్రకటనకు అనుగుణంగానే ఉంటుందనీ, ఆ ప్రకటన ప్రకారం ఏ రాష్ట్రంకూడా తన ఇష్టానికి వ్యతిరేకంగా భారతసమాఖ్యలో చేరాలన్న నిర్బంధం ఉండదనీ, పాకిస్థాన్ సమస్య భారతదేశంలో పరిష్కారం కావాలసిందేననీ అతడన్నాడు. 'పాకిస్తాన్ వల్లనే పరిష్కారం జరుగుతుందని అనుకోకపోయినప్పటికీ, అది ఎంతమాత్రం పనికిరాదు అని ఎన్నడూ నేను అనలేదు. ఆఖరికి సూచన ఐనా చేయలేదు." అని కూడా అతడన్నాడు.

### లాస్కీ ఉపన్యాసము

బ్రిటిషు కార్మికపక్షం భారతసమస్యా పరిష్కారానికి కొన్ని ప్రతిపాదనలు చేసిందని కూడా లాస్కీ ఇండియా లీగ్ సమావేశంలో మాట్లాడుతూ అన్నాడు. భారత రాజకీయ ఖైదీలను విడుదల చేయవలసిందనీ, భారతదేశంలోని వివిధ పక్షాల ప్రతినిధులతో కూడిన జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయవలెనని జిన్నాగారినీ, జవహర్‌లాల్ నెహ్రూగారినీ కోరవలసిందనీ వారు సైప్రాయిని కోరారట.

తగాదాలు పూర్తిగా పరిష్కారం అయేవరకు పార్టీలమధ్య తాత్కాలిక ఏర్పాటు జరగవలసిన సమయంవచ్చింది. జపాన్‌పై విజయం సాధించేవరకూ జరుగకుంటే సమయం మించిపోతుంది అన్నాడు.

### 'నేనే క్రిప్సునైతే'-

తర్వాత లాస్కీ స్టాఫర్డు క్రిప్సు భారతదేశంలో సంప్రతింపులు జరిపిన విధానాన్ని విమర్శించాడు. తానే క్రిప్సు నైనట్లయితే కాలపరిమితి పెట్టుకొని అక్కడికి వెళ్ళేవాడు కాదనీ, వివిధ పార్టీల మధ్య సమాధానం కుదిరేవరకూ అక్కడే ఉండేవాడననీ, వెళ్ళడానికి ముందే ఏమి చేయటానికైనా సరే వీలుండే అధికారాన్ని ఇవ్వవలసిందని చర్చిల్‌ను గట్టిగా అడిగేవాడననీ అతడన్నాడు.

భారత స్వాతంత్ర్యం విషయంలో బ్రిటిషు ప్రభుత్వమూ, కార్మికపక్షమూ ఇప్పుడు అవలంబించే దృక్పథమే భారతసద్భావానికి ఒరిపిడిరాయిగా ఉంటుందన్నాడు లాస్కీ.

జరుగుతున్న ఎన్నికల సందర్భంలో కనీసం ఏ పక్షాల నాయకులు చేసుకొనే వాద ప్రతివాదాలలో భారతదేశ సమస్య ప్రాధాన్యానికి వస్తోందని రాయిటర్ పార్లమెంటరీ ఎడిటర్ వ్రాశాడు.

### శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారతీయుల సంతోషం

ఎన్నికలలో నెగ్గితే కార్మికపక్షంవారు జిన్నానుగానీ, జవహర్‌లాల్ నెహ్రూనుగాని భారతదేశంలో జాతీయ ప్రభుత్వం ఏర్పరచవలసిందని కోరతారని లాస్కీ చేసిన ప్రకటన శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత స్వాతంత్ర్యంకొరకు ప్రయత్నిస్తున్న భారతీయులకు చాలా సంతోషం కలిగించిందని అక్కడి రాయిటర్ న్యూస్ ఏజెన్సీ స్టాఫ్ వ్రాశాడు.

భారత స్వాతంత్ర్యసంఘ కార్యదర్శి, 'హాయిస్ ఆఫ్ ఇండియా' సంపాదకుడూ అయిన నాష్టర్ అనూప్‌సింగ్ వ్రస్తో మాట్లాడుతూ, లాస్కీ కార్మికపక్షనాయకులలో చాలా ముఖ్యుడు కనక బ్రిటన్‌లో కార్మికపక్షం అధికారంలోకి వస్తే నిజంగానే ఏదో సత్ఫలితం కలిగి తీరుతుందనే నమ్మకమన్నాడు.

### క్రిప్స్‌ఎందుకు విఫలుడైనాడో అందరికి తెలుసు

క్రిప్సు విషయంలో లాస్కీ చేసిన విమర్శను గురించి మాట్లాడుతూ క్రిప్సు ఎటువంటి పరిమితులలో ఉండి పనిచేశాడో అందరికీ తెలిసినదేననీ, అవని కంటెంగం [illegible]

## రష్యాతో మైత్రిముఖ్యం
### కార్మికసభలో మారిసన్ ప్రసంగం

బ్లాక్‌పూల్, మే 22 : అత్యుత్సాహంతో జరుగుతున్న కార్మికపక్ష సమావేశంలోనే బ్రిటిష్ దేశీయ శాఖామంత్రి హెర్బర్టు మారిసన్ 1945 ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాడని రాయిటర్ ప్రత్యేక విలేఖరి జాకెంచీ తెలియజేస్తున్నాడు. వివిధ ప్రాంతాలనుంచీ వచ్చిన సభ్యులతో సభాస్థలి కిటకిట లాడుచున్నది.

జూలై నెలలో పార్లమెంటు ఎన్నికలు జరగబోతున్నవనే నిర్ణయాన్ని, ప్రధాని చర్చిల్ ఎప్పుడు ప్రకటిస్తాడా అని ప్రేక్షకులందరూ అనుకూలం ఎదురుచూస్తున్నారు. రానున్న ఎన్నికలయుద్ధంలో బ్రిటిష్ కార్మికపక్షం నిరవధారం చేసి విజయలక్ష్మిని సాధించాలని హెర్బర్టు మారిసన్ తనపక్షంవారందరికీ హెచ్చరిక చేశాడు. ఒక్క పారిశ్రామిక ప్రాంతాలలోనేగాక, దేశమంతటా ఈ విజయాన్ని సాధించడం అవసరమనికూడా ఉద్బోధించాడు.

కార్మికపక్షం అనుసరించదలచిన పంచవర్ష ప్రణాళికను ఈ క్రింది సూత్రాలు ప్రాతిపదికగా ఉంటవని కూడా మారిసన్ స్పష్టపరిచాడు. బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలపై ఆధిపత్యం వహించడం; దేశీయ రవాణా మార్గాలపైనా, ముఖ్యంగా ప్రజాయాజమాన్యాన్ని స్థాపించడం; సత్వ్యాపారాన్ని అదుపాజ్ఞలలో వుంచడం; యుద్ధ [illegible] రీతిగా ఆర్థిక కంట్రోల్ విధానాన్ని అనుసరించడం.

### క్రిప్సు పునరాగమనం: సభ్యుల హర్షాతిశయం

సర్ స్టాఫర్డ్ క్రిప్సును 1938 లో కార్మిక పక్షంనుంచి బహిష్కరించారు. ఇతడు తిరిగి ఈపక్షంలో చేరి సమావేశంలో ప్రసంగించడానికి రాగానే సభ్యులు హర్షాతిరేకంతో స్వాగతించారు. మారిసన్‌ను సమర్థిస్తూ సర్ స్టాఫర్డ్ క్రిప్సు ఇలా ప్రసంగించాడు:

"ప్రముఖ మిత్రరాజ్యమైన రష్యాతో ఏవిధమైన తగాదాను పెట్టుకోడానికి మనం సమ్మతించజాలమని స్పష్టపరచాలి. జనరలు ఫ్రాంకోలాంటి వ్యక్తులనుగాని, గ్రీసు రాజును పోలిన వారినిగాని, ఇతర ఫాసిస్టులనుగాని ఈ దేశ ప్రభుత్వం బలపరచకూడదు?

### డాల్టన్ ప్రసంగం

బ్రిటన్‌లో కార్మిక ప్రభుత్వమే ఏర్పడినట్లయితే డా॥ హ్యూ డాల్టన్ బహుశ విదేశాంగమంత్రి అవుతాడు. ఇతడు ప్రస్తుతం వ్యాపారశాఖబోర్డుకు అధ్యక్షుడు.

కార్మికమంత్రివర్గ విదేశాంగ విధానం ఏవిధంగా వుండేదీ తొలిసారిగా స్పష్టపరుస్తు ఇతడు నేటిసమావేశంలో ఈవిధంగా ప్రసంగించాడు: పాలస్తీనా విషయంలో చర్చిల్ మంత్రివర్గం ప్రస్తుతం అవలంబిస్తున్న పద్ధతి ఏమాత్రం సబబు గాలేదు. పాలస్తీనాకు యూదుల వలసను జనివార్యమైనా జర్మనీ చేస్తే, పోషించ చేయడం ప్రతిశంగా అధర్మమే గాక, రాజకీయంగా అవాంఛనీయమైన విషయం కూడా. పాలస్తీనాలోకి యూదుల వలస యథేచ్ఛగా సాగనివ్వాలి; వారికి ఆ విషయంలో మనం చేయూతా నివ్వడం అవసరం.

లు చాలామంది అభిప్రాయపడ్డారని అనూప్ సింగ్ అన్నాడు. క్రిప్సు రాయబారం విఫలమవటానికి చర్చిలే కారణమని భారతీయులలో అనుమానం ప్రబలిందనీ, ఈ అనుమానాన్ని లాస్కీ ప్రకటన బలపరుస్తోందనీ, ఏమైనా భారతీయులు వాగ్దానాలంటేనూ, లాస్కీ మొదలైనవారు చూపించే ఆశలంటేనూ విసుగెత్తి పోయారనీ, కార్మిక పక్షం విషయంలో కూడా ఈ విసుగూ నిరాశ [illegible] పెరుగుతోందనీ, కార్మికపక్షం అధికారంలోనికి వచ్చినా భారతదేశం విషయంలో ఏదో పెద్ద మార్పులు రావటానికి తగినంత వెలారటేవారి కుంచదని అనుకొంటున్నారనీ, లాస్కీ, బ్రెయిల్స్ ఫర్డుల లాంటివాళ్ళు అధికారంలోకి వస్తే భారత పరిస్థితి నిజంగా ఆశాజనకంగా ఉంటుందనీ అనూప్ సింగ్ అన్నాడు.

### జె. జె. సింగ్ వ్యాఖ్య

అమెరికాలోని ఇండియాలీగ్ అధ్యక్షుడు జె. జె. సింగ్ లాస్కీ ప్రకటనపై వ్యాఖ్యచేస్తూ ఇట్లా అన్నాడు: లాస్కీ బ్రిటిష్ మితవాదులలో ఒకడు. భారతదేశం విషయంలో కూడా ఇతడు మితవాదిగానే ఉంటాడు. వాస్తవం ఏమిటంటే అసలు కార్మికపక్షం ఎన్నికలలో గెలిచి [illegible]

## పాసిస్టు పద్ధతి
1 వ పేజీ తరువాయి

[illegible]

### చర్చిల్ వ్యాఖ్యానం

[illegible]

### నాయకత్రయ సభకు చర్చిల్ వెళ్ళగలడా?

బ్రిటిషు పార్లమెంటు ఎన్నికలు జూలై [illegible]

[illegible]

## ఆదరాబదరా ఎన్నికలు జరపాలని కుతంత్రం!
### "హెరాల్డ్" పత్రిక వ్యాఖ్య

[illegible]

## భద్రతాసంఘంలో ప్రాతినిధ్యం
### రష్యాలోని 16 రిపబ్లిక్కు రాజ్యాలకూ కోరుతపట

శాన్ ఫ్రాన్సిస్కో, మే 22: [illegible]

## ట్రీస్టె సమస్య
(1-వ పేజీ తరువాయి)

[illegible]

### ఇటాలియనులపై ఆరోపణ

[illegible]

### ధోరణిలో మార్పు

[illegible]

### రష్యా వైఖరి

[illegible]

### "టైమ్సు" పత్రిక వ్యాఖ్య

[illegible]

..మరి అతను ఇదివరకే లైఫ్‌బాయ్ అభ్యాసము నేర్చుకున్నాడు!

ఆటవస్తువులలో ఆడుకొంటూ అతను తన బుద్ధిని చేతిని కలిపి ఉపయోగించుట అభ్యాసము చేసుకుంటున్నాడు. అతను తన తల్లివద్ద నేర్చుకున్న లైఫ్‌బాయి అభ్యాసము అతనిని ఇప్పుడు ఆటవస్తువులలోను ఉండే "మురికి వలని అపాయము" నుండి అతనిని రక్షించే లైఫ్‌బాయి సబ్బును ప్రతిదినము వాడుటయే.

LIFEBUOY SOAP

లైఫ్‌బాయ్ యంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది ఇది మంచి అలవాటు

L. 80-169 TL LEVER BROTHERS (INDIA) LIMITED



మీ భావి జీవితం యావత్తు ఇప్పుడు మీరు చేసే పనిపై ఆధారపడి వుంటుంది

మీ భావి జీవితాన్ని సౌభాగ్యవంతం చేసుకోడానికి ఇదే సమయము. ఈ క్రింది వృత్తులలో ఇప్పుడే టెక్నికల్‌గా తరిఫీదును ఉచితముగా పొందండి. శాంతి సమయంలో ఈ తరిఫీదును పొందడానికి వందలకొలది రూపాయలు ఖర్చుచెయ్యాలి. ఇండియా ప్రభుత్వపు టెక్నికల్ ట్రెయినింగు స్కీము మీవంటివారి కోసమే ఉద్దేశించబడింది. తరిఫీదు కాలములో మీకు తగినంత స్టయిపెండు ఇవ్వబడుతుంది. ఇక, తరిఫీదు కాలము పూర్తి అయిన తరువాత ఇండియా రక్షణశాఖలో మంచి జీతంగల టెక్నికల్ ఉద్యోగం ఇవ్వబడుతుంది. మీ నైపుణ్యం, అనుభవం యుద్ధానంతరము సివిల్ పరిశ్రమలలో తప్పనిసరిగ మంచి ఉద్యోగాన్ని ఇప్పించగలవు.

నేడే చేరి మీ అవకాశాల్ని వృద్ధిచేసుకోండి

(ఎ) వడ్రంగి, కమ్మరి, లైన్స్‌మన్, మోల్డర్స్ ఇత్యాది రాగి పనివారు, వెల్డర్లు.

(బి) తాపీ పనివారు, వల్కనైజర్లు.

వెల్డర్ తాపీ పనివాడు వడ్రంగి కమ్మరి

చేరుటకు యోగ్యతలు

(ఎ) వయస్సు: 17½ నుంచి 30 సంవత్సరములు.

పైన (ఎ) లో తెల్పబడిన పనులలో చేరుటకు తమ స్వభాషలో తగినంత ప్రవేశముండాలి. ఇంగ్లీషు మెట్రిక్యులేషను చదువుట, వ్రాయుట తెలియాలి.

(బి) వృత్తులలో చేరుటకు విద్య అక్కరలేదు.

పూర్తి వివరములకు ప్రొసెప్టస్ కు క్రింది చిరునామాకు ఇప్పుడే వ్రాయండి

ప్రొవిన్షియల్ (ట్రేడ్) ఆఫీసర్ టెక్నికల్ ట్రెయినింగ్ స్కీము, C/o నేషనల్ సర్వీస్ లేబర్ ట్రిబ్యునల్, మౌంట్ రోడ్, పోస్ట్ బాక్స్ ..., మద్రాసు.

AAA ...


# క్షామప్రాంతాల్లో కల్లుపాకలు తీసివేయాలి

విజయనగరం, మే 18: విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి మక్కా సూర్యనారాయణరెడ్డిగారి అధ్యక్షతను నిన్న ఇక్కడ సమావేశం అయింది. కిసాన్ కాంగ్రెస్ వసూలుచేసిన, చేస్తున్న క్షామనిధిని చేతిపరిశ్రమల ద్వారా చీపురుపల్లి తాలూకా క్షామపీడిత ప్రజలకు శాశ్వత జీవనోపాధి కలిగించుటకు ఉపయోగించాలని విద్యార్థి, యువజన కాంగ్రెస్ వారలుకూడా అనిసంగానే చేయాలని కోరుతూనూ, తీర్మానించారు. క్షామప్రాంతాల్లో కల్లు, సారాయి అంగళ్లను మూసివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మల్కాపురం నీటికరువు

విశాఖపట్నం, మే 18: ఈ సమీపపు మల్కాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి బి. అప్పలస్వామిగారు ఇలా తెలుపుతున్నారు:- "వేసవిరాగానే ఇక్కడి బావులన్నీ నాగ్గిలుగా ఎండిపోతున్నవి. గ్రామానికి మైలు దూరాన ఉన్న పొలాల్లోని నూతుల్లోంచి రాత్రి 12 గంటలకు నీళ్లు తెచ్చుకోవాలి. అప్పటికూడా ఆలస్యంగా పోయినవారికి బురదనీళ్లు కొద్దికొద్దిగా దొరుకుతవి. రాత్రి పగలు అనే తేడా లేకుండా స్త్రీలు నీళ్లు మోస్తూనే ఉంటారు. ఈ నేల నూతులమీద తాటిదూలాలమీదుగా మధ్యకుపోయి స్త్రీలు నీళ్లుతోడుకొనేప్పుడు ప్రమాదాలు సంభవిస్తున్నవి. గ్రామస్థులు కొన్నియేళ్లనుండి ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకొంటున్నారు. ప్రభుత్వం వెంటనే నీటి సరఫరా విషయమై ఆలోచించకుంటే ప్రజలు అంటురోగాలకు గురిఅవుతారు.

## విశాఖపట్నం జిల్లా విభజన

శ్రీకాకుళం, మే 19: ఉ. వి. జిల్లా ప్రజామండలి తరఫున శ్రీ బి. వి. రమణయ్యశెట్టి, బుర్రా శంకరశాస్త్రి, బొంతా అప్పారావు, ఎన్. నరసింహస్వామి మున్నగువారు 10 మంది ప్రజల సౌకర్యార్థమూ పరిపాలనా సౌకర్యార్థమూ ఇప్పుడున్న విశాఖపట్నం జిల్లాను రెండుగా విభజించి ఉత్తర, దక్షిణ విశాఖజిల్లాలుగా ఏర్పరచమని జిల్లా కలెక్టరుద్వారా గవర్నరుకు విజ్ఞప్తిచేశారు. ఉ. వి. జిల్లాకు శ్రీకాకుళమును ముఖ్యపట్నంగా చేయవలెనని 10 కారణాలకు చేర్కొన్నారు. కలెక్టరు తాను సిఫారసు చేసినట్లు చెప్పారు.

# రాయలసీమ కవిసమ్మేళన

## తిరుపతిలో ప్రముఖుల ప్రసంగాలు

తిరుపతి 20: 20-5-45 సాయంకాలం 7 గంటలకు తిరుపతి హైస్కూలు హాలులో శ్రీ ఎం అనంతశయనం ఎం. ఎల్. ఎ గారి యధ్యక్షతను సభజరిగినది. శ్రీ P.V. రామానుజస్వామిగారు (ఓరియంటల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టరు) శ్రీ ... పసిడా చారిగారు ఎం.ఏ.బి. హెచ్. డి. యిత్యాది ప్రముఖులు కవులు సభనలంకరించిరి.

రాయలసీమ కవి సమ్మేళనావశ్యకతను సూచించియు, దాని ధ్యేయమును నొక్కి సారస్వత మాసపత్రికను ప్రకటించవలసిన యావశ్యకతను సూచించియు చర్చలు సాగి తుద సముచితముగ తీర్మానములు గావింపబడినవి.

ప్రకృతము ఐదుగురు సభ్యులుగల కార్యనిర్వాహకవర్గమొకటి ఎన్నుకొనబడినది. శ్రీ మాడభూషి వెంకటాచార్యులుగా రధ్యక్షులైయుందురు. శ్రీ శంకరం బాడి సుందరాచారిగారు కార్యదర్శిగ వర్తింతురు.

కార్యనిర్వాహకవర్గమువారు 21-5-45 నాడు సమావేశమై కావలసిన నిధినిధాయల పీమ ప్రముఖులనుండి వసూలుచేయు విధానమును నిర్ణయింతురు. (స్వ. వి.)

## తిరుపతి దేవస్థానకమిటీ

తిరుపతి, మే 21: తిరుమల తిరుపతి దేవస్థానకమిటీ సమావేశము నిన్నటిదినము కూడ జరిగినది. కాని పత్రికా విలేఖరులను లోనికి అనుమతించలేదు. సమావేశము అయిన పిదప అధ్యక్షులైన శ్రీ డి॥ బి॥ వి. రఘునాథరెడ్డిగారు మన విలేఖరితో యీక్రింది ప్రకారము అన్నారు:—

అడ్మిను కమిషనరు శ్రీ సి. రామస్వామిరెడ్డిగారిచే సమర్పింపబడిన 1366వ ఫసలీ బడ్జెట్టును కొన్ని మార్పులతో కమిటీవారు అంగీకరించారనియు, దేవస్థానము ఏర్పాటు చేయపోవు కాలేజికి కావలసిన ఉద్యోగస్థులను మంజూరుజేసినట్లుగాను అన్నారు. పై కాలేజికి శ్రీ వేంకటేశ్వరా కాలేజీ, అని పేరుపెట్టవలెనని నిశ్చయించినట్లున్నూ అన్నారు. కాలేజికి ప్రిన్సిపాలుగా ఎవరిని నియమించినారని మా విలేఖరి అడిగినదానికి, ఇంకా ఎవ్వరిని నియమించలేదని అన్నారు.

## ప్రమాదం

ఒంగోలు కాపురస్థుడైన శ్రీ కోటయ్యగారు తిరుపతికి యాత్రగా వచ్చియుండిరి. నిన్నటిదినం అతని కుమార్తె గాలిగోపురంలో ఒక ప్రక్కనుండి మరొక ప్రక్కకు పాటు గుండాగా మిలిటరీలారి ఎక్కి ఒక గంట సేపు పిదప మరణించినది. (స్వ. వి.)

## వెలమకులాభ్యుదయ సభ

రాజమండ్రి, మే 15: శ్రీ ఛత్రేటి పరసురామ్ నాయుడుగారి అధ్యక్షతను మే 6న వెలమకులాభ్యుదయ మహాసభ జరిగింది. శ్రీ కొల్లి అప్పలస్వామిగారు స్వాగతం చెప్పారు. యార్లగడ్డ సింహాచలంగారు ప్రారంభం చేశారు. ఏ రాజకీయ పక్షంతోనూ యీ సంస్థకు సంబంధం లేదనీ, సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యావిషయకంగా సంఘీయుల అభివృద్ధికి యీ సంస్థ కృషిచేస్తుందనీ, కోస్తా జిల్లాలో 10 లక్షలకు పైగా వెలమవారున్నారనీ, వెలమలెల్లరూ భారత స్వాతంత్ర్య సంపాదనకు వ్యక్తిగతంగాపాల్గొనడం ధర్మం అనీ చెప్పారు.

రాజమండ్రి నాల్గవ స్టాండర్డు మొదలు ఎస్. ఎస్. ఎల్. సి. చదువుకొనే బీద వెలమ విద్యార్థులకు 18 స్కాలరుషిప్పు లివ్వటానికి సభ తీర్మానించింది. విశాఖపట్నంలో ఉన్న కేంద్ర సంఘంవారిని, వెలమకులాభివృద్ధికిగాను పత్రికను నడపమని కోరారు. రాజమండ్రిలో వెలమకులాభ్యుదయ మహాజనసభ ప్రారంభించి స్థాపించారు. ఈ సంఘానికి కొల్లి అప్పలస్వామిగారు అధ్యక్షులు. ... అప్పలస్వామిగారు కార్యదర్శి.

## ఆర్యవైశ్య సభలు

అనకాపల్లి, మే 17: స్థానిక వైశ్య మహాజనసభవారు నిన్న సమావేశమై 22వ ఆర్యవైశ్య మహాసభలో పాటు జూను నెలలో వ్యాయామ, మహిళా, యువజన సభలు, కవిపండిత పరిషత్తు జరుప నిశ్చయించారు. ఉప్పల సత్యనారాయణశ్రేష్ఠిగారు అధ్యక్షులుగను, గ్రంధి రామమూర్తిశెట్టిగారు ప్రధాన కార్యదర్శిగను ఆహ్వానసంఘము ఏర్పాటైనది.

## హత్య

మదనపల్లి, మే 18: పుంగనూరు ఇలాకా కందూరులో పట్టపగలు బీడీ ఆకుల ఇజారా పోటీలలో హత్యజరిగినట్లును, పోలీసువారు కొందరిని అరెస్టు చేసినట్లును తెలుస్తున్నది.

మేసుకులను నిషేధించిన మదనపల్లి సంతె 22 తేది నుండి నిషేధం తొలగించినారని మదనపల్లి విలేఖరి వ్రాస్తున్నాడు.

## సోడా ఇచ్చినవారి బట్టలే ఉతకడం

తాడేపల్లిగూడెం, మే 18: బట్టల సోడా సప్లయికాక, చాకళ్లు బట్టలు ఉతకడం మానివేశారు. సోడా తెచ్చుకొన్నవారికి మాత్రమే బట్టలు ఉతికి ఇస్తున్నారు.

# ఆంధ్ర రైతాంగ విద్యాలయం

## ఈనెలాఖరునముగుస్తుంది

నిడుబ్రోలు, మే 20: ఆంధ్ర రైతాంగ విద్యాలయం ఏప్రియల్ 27 నుంచి ఆచార్య రంగాగారి నాయకత్వమునందు జరుగుచున్నది.

శ్రీయుతులు గద్దె రంగయ్యనాయుడు, వి. రాఘవయ్య, సి. హెచ్. జగన్నాథం, అయ్యదేవర కాళేశ్వరావు పంతులు ఎం. బాపినీడు, బెజవాడ గోపాలరెడ్డి, భరతన్ కుమారప్పగార్లు వచ్చి వుపన్యసించిరి.

యింకా పలువురు నాయకులు వచ్చెదరు. విద్యాలయము యీ నెల 31 వరకు జరుగును. యిప్పటివరకు 150 విద్యార్థులు 15 మంది స్త్రీలు శిక్షణ పొందుచున్నారు. (స్వ. వి.)

## చీరాలలో అద్దకం పనివారల దుర్భర స్థితి

### వెయ్యిమంది నిరాధారులైరి

చీరాల, మే 21: యిటీవల సెంట్రల్ గవర్నమెంటువారు గుడ్డమీద చేతి అద్దకం వేయకూడదని ఉత్తరువులు జారీ చేసిరి. అందువల్ల చేతి అద్దకంకు వర్తకులు తాను లుయివ్వడం మానివేసినారు. తత్ఫలితముగా చీరాలలో పనిచేయుచున్న షుమారు 100 కార్ఖానాలు మూలబడినవి. ఈకార్ఖానాలలో పనిచేయుచున్న షుమారు 1000 మంది నిరాధారులై చాలా బాధపడుచున్నారు. ఈవిషయం విచారించి తగు సక్రమ ఆందోళనచేయుటకై పైపనివారల సభ గాదిరెడ్డి వెంకటేశ్వర్లుగారి మేడమీద శ్రీయుత షేక్ ఛేటి వెంకటాద్రిగారి అధ్యక్షతను జరిగినది. పై విషయంలో స్థానిక పెన్సైలు కంట్రోలు ఆఫీసర్ల వద్దకు రాయబారం వెళ్లి తమ కష్టములు చెప్పుకొని సహాయంపొందుటకు తీర్మానించిరి. తరువాత చీరాల వస్త్ర, చేతి అద్దకం కార్ఖానాల సంఘము స్థాపింపబడెను. ఆ సంఘమునకు షేక్ ఛేటి వెంకటాద్రి గారు అధ్యక్షులుగను, గాదిరెడ్డి హనుమంతరావుగారు కార్యదర్శిగను యెన్నుకొనబడిరి. గ్రామములో అద్దకం పనివారలు కార్ఖానాలు సంఘములో చేర్పబడెను. త్వరలో అధికారులవద్దకు ఒక రాయబారం వెళ్లెదరని తెలియుచున్నది.

# సభలు

## మోటారు యూనియన్స్ సభ

ఆంధ్రరాష్ట్ర మోటార్ యూనియన్స్ కాన్ఫరెన్సు గుంటూరులో జూన్ 3వ వారంలో జరుగునని ఆం. రా. మో. యూనియన్స్ కాంగ్రెస్ కార్యదర్శి ఎ. రామబ్రహ్మంగారు వ్రాస్తున్నారు.

## యువ కాంగ్రెస్

నిడుబ్రోలులో మే 28న ఆంధ్రరాష్ట్ర యువజనకాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరుగునని రా. యు. కాంగ్రెస్ కార్యదర్శి రామకుమారవర్మగారు వ్రాస్తున్నారు.

## తూ. గో. జిల్లా గ్రంథాలయ మహాసభ

రాజమండ్రి, మే 18: తూర్పు గోదావరిజిల్లా గ్రంథాలయ మహాసభ ఈ 26న గోపాలపురంలో శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి అధ్యక్షతన జరుగుతుంది.

## అనంతపురం రైతుసభ

ముక్కపట్నంలో 26 తేదీని అనంతపురం జిల్లా రైతుమహాసభ జరుగును. అధ్యక్షుడు ఓ. రాజేశ్వరరావుగారు; ప్రారంభకులు: వావిలాల గోపాలకృష్ణయ్యగారు.

తెనాలిలో, ఆంధ్రరాష్ట్ర దేశీయ (వెస్టర్న్) వైద్యసభ జూన్ రెండవవారంలో జరుపుటకు నిశ్చయం అయింది.

## విశాఖజిల్లా సభలు

శ్రీకాకుళం, మే 19: విశాఖపట్నం జిల్లా కిసాన్ కాంగ్రెస్ మహాసభాధ్యక్షులు బి. ఎస్. ఎన్. రెడ్డిగారు ఇలా వ్రాస్తున్నారు:—

ఉభయ విశాఖపట్నం జిల్లాల కిసాన్ కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ సభలు, రాజకీయ బాధితుల మహాసభలు బొబ్బిలి తాలూకాలో జూన్ 20న జరుగుతవి. ఓ. గో. షేర్, విశ్వనాథదాస్ పంతిర రాఘులింగం మేస్త్రరుగార్లు ఆయా సభలకు అధ్యక్షత వహించ కోరినాము.

## ఆంధ్రపత్రికా సంపాదకులసభ

జూలైలో జరగవలసిన ఆంధ్రరాష్ట్ర పత్రికా సంపాదకుల 3వ వార్షిక మహాసభకు తగు సన్నాహాలు చేయవలసినదిగా కార్యవర్గం ఈ 16న బెజవాడలో తీర్మానించిరి. తిరుపతి, బెజవాడ, విజయనగరాలనుంచి ఆహ్వానించి ఉన్నారు. ఆహ్వానింప దలచినవారు ఈ 28 లోగా సంయుక్త కార్యదర్శికి (సి/ఓ క్రమజీవి రాజమండ్రి) వ్రాయవచ్చునని వి. సత్యనారాయణాచార్యగారు వ్రాస్తున్నారు. (స్వ. వి.)

# మదరాసు రేడియో

మే 25 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30; మ॥ 2-30 కే. ఆర్. చంద్రా. మ॥ 1 0పసి. నాయుండలి (తెలుగు) మ॥ 2-10; సా॥ 7-15 టి. పద్మనాభన్. మ॥ 3 0; సా॥ 4-30 యు వి. వెంకటకృష్ణన్. సా॥5-30 వి. ఎస్. రాజన్. రా॥ 8-0 సాహిత్యమున శాస్త్రవివృతి రాయల రాజవీరగూర్చి తెలుగులో ధరణికోట వెంకటసుబ్బయ్య ప్రసంగం. రా॥8-15 ఫి. వి. శఠగోపన్. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 రసరంగిణి. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥9-30 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ (ఫిడేలు)

* * *

## తిరుచినాపల్లి రేడియో

సా॥ 6-0; రా॥ 8-45 కమలానాగరత్నం 8-0; రా॥ 8-15 కే. వి. శివసుబ్రహ్మణ్యపిళ్లై. రా॥ 10-0 రికార్డులు.

# మదరాసు ధరలు

మదరాసు, మే 23:

వేరుసెనగ: (531 పా॥ రా॥ 1-3 ఎర్రు కోస్తా గింజలు) ప్రొత్తరకం మెషినవత్తు వీటా అరను పెం 60-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-3 దెబ్బరకం 140-0-0 ఎర్రుపెల్లర్ (సప్లాయిడ్డుతో సహా) రు. 143-0-0 146-0-0 ఆముదానూనె 38 పౌనుగల డబ్బా 1-3 ఫ్యాక్టరీ డిబ్బది నాయుటు (సిపోసురకం) 1100-3 130-0-0 .50-0-0: రెండోరకం కొనడానికి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎ: 3 పెద్దవి వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0. చక్కెర: ఖాన్సారు 52-6-0 53-1-0.

బంగారు; వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పదసరు 1-3 (విల్లవరి) 51-4-0 పెద్ద బంగారు తులం 76 1-4. సిసువెండి తులము 100-3 (కెపి) 132-4-0 తులం వెండి 1-3 1-5-6.

## నూలుధరలు

మధురమిల్లు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5పౌ) 25-0-0. కోదండరామ మిల్లు: నెం. 20½ రంగోడియా (10 పౌ) 11-10-0 40 నెం. వాయిదేము (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. గోల్డరి మొంటెరకం (5 పౌ) 19-0-0. 60 నెం. ఫిన్స్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0.

### లండన్ వెండి మార్కెటు

లండన్, మే 22:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అధిక వ్యాపారం జరిగెను.

| | నిన్నటి ధర | నేటి ధర |
|---|---|---|
| ఫోజరు | 25¼ | 25¼ |
| వాయిదా | 25¼ | 25¼ |

### బంగారు

సున్నితమైన బంగారుకడ్డీలు ఔన్సు 1-కి

| | | |
|---|---|---|
| పౌనుకు | షి. 8-8-0 | షి 8-8-0 |

### లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, మే 22:

నిర్ధుష్టనగలు కారోమాండల్ పప్పు - ఉంటిను తూర్పుకోస్తా పరుపు టన్ను 1 కి నామకం

| | నిన్నటి ధర | నేటి ధర |
|---|---|---|
| | షి. 30-15-0 | షి. 30-15-0 |
| పశ్చిమకోస్తా పరుపు టన్ను 1 కి నామకం | షి. 30-15-0 | షి. 30-15-0 |

### న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, మే 21

న్యూయార్కు దూది: జులై 22.83 22.89 అక్టోబరు 22.42 / 22.42 డిసెంబరు 22.29 / 22.29 జనవరి 22.26 / 22.26 మార్చి 22.17 / 22.17 మే 22.07 / 22.07 జూలై 21.86 / 21.86 అక్టోబరు — —

| | | |
|---|---|---|
| డిసెంబరు | ... | ... |
| మిడ్లింగ్ హాజరు | | 23 35 |
| జూలై (గరిష్ఠధర) | | 22 89 |
| (కనిష్ఠధర) | | 22 77 |

# నోటీసు

## మద్రాసు హైకోర్టులో అప్పీలు వైపున, మద్రాసు

1938 వ సం. ఫ్ర ఎ. యస్. నెం 175 లో
1945 వ సం. ఫ్ర సి. యం. పి. నెం 2681
1942 వ సం. ఫ్ర సి. యం. పి. నెం 4011

పిటిషనరు:-రావ్ సాహెబ్ వల్లభనేని బాపయ్యచౌదరి.

ఎవరి

రెస్పాండెంట్లు:-1. రంధి సూర్యనారాయణమూర్తి, 2. రంధి రామచంద్రరావు

ఇందుమూలముగ ఎల్లరకు తెలియచేయునదేమనగా- పై నిమయమున 1945 మే 22 వ తేదీ హైకోర్టు ఆర్డరు ప్రకారము కోర్టువారి ఆమోదమునకు లోబడి శ్రీ సత్యనారాయణ రైస్ మిల్లు, రాజమండ్రి, రిసీవరు, రావ్ సాహెబ్ వి. బాపయ్య చౌదరి గారిచే 1945 జూన్ 6 వ తేదీ ఉదయం 11 గంటలకుండి మిల్లు ఆవరణలో బహిరంగ వేలమున కవులుకు ఇవ్వబడును. కవులు కాలము స్వాధీనపరచిన తేదీనుండి ఒక సంవత్సరమువరకు స్థిరమైయుండును. పాట కొట్టివేసినప్పుడు పాట మొత్తమున సగము రిసీవరుగారి వద్ద డిపాజిటుచేయవలెను. మిగిలిన మొత్తము కోర్టు ఆమోదించిన ఆరువారములలో చెల్లించవలెను. ఇందుకు తప్పినచో కవులు రద్దు చేయబడును, కవులు తీసికొనినవారు అంతవరకు చెల్లించిన మొత్తమున ఏ భాగమును తిరిగి పొందజాలరు. కవులుకిచ్చు యంత్ర సామగ్రి జాబితా వేలములో కొనదలచినవారు 4-6-45 నుండి మిల్లు ఆవరణలో చూచి కొనవచ్చును. మిల్లుకు షుమారు 5000 ల కటుబడ్డున్నవి. మిల్లుకు చెందిన బాయిలరు ప్రస్తుతము మరమ్మత్తులో ఉన్నది.

కొనదలచినవారు రు. 25,000 లకు సెక్యూరిటీ ఇవ్వవలెను. కవులు 1945 వ సం సి. యం. పి. నెం. 2681 లో ఈ గౌరవనీయమగు కోర్టు నిర్ణయించిన నిబంధనలకు లోబడియుండును. ఈ నిబంధనలు రిసీవరుగారివద్దనుంచిగాని మిల్లు ఆవరణలో గాని ది 4-6-1945 నుండి తెలుసుకొనవచ్చును.

అడ్వకేట్ జనరలు ఆఫీసు, హైకోర్టు, మద్రాసు, 22-5-1945. — టి. వెంకటాద్రి, రిసీవరుగారి అడ్వకేటు


"SCABIOL"
AN IDEAL REMEDY FOR ALL SKIN DISEASES
స్కేబియాల్
తామర, ఉష్ణపుకర్రలు, మొటిమ, మున్నగు సకల చర్మవ్యాధుల నివారణకు అనుపానముగునది అంతట దొరకును. తయారుచేయువారు
ది మధుర కాటేజ్ ఇండస్ట్రీస్,
80, ... మద్రాసు



LILY TOILET Powder
RATNA TOILET WORKS
మీ చర్మమును కనుగుణమగు సౌందర్య గోపాదము
లిల్లీ టాయిలెట్ పౌడరు
మిక్కిలి సున్నితమైనది. అతిమృదువుగా చర్మములో కలిసిపోవుటచే కొంతసేపటిగను హాయి కల్గినట్లు కన్పించును.
రత్నా టాయిలెట్ వర్క్సు,
3. ... మద్రాసు



జాంబక్‌నువాడి మీ కాలి సంకటములను పోగొట్టుకొనుడు

ప్రతిరాత్రి దానితో మర్దన చేయుడు

బాధకల్గించు పాదములను, వాచిన చీలమండలకు జాంబక్ తోసాటి వేరొకటిలేదు. అనుదినము దీనితో చీలమండల క్రింద, అరికాళ్లకు, వ్రేళ్లనడుమ మర్దనచేయుడు. జాంబక్ లోని పరిశుద్ధమైన మూలికా తైలములు చర్మములోనికి సులభముగాయింకి నొప్పిని మంటను త్వరగా తగ్గించును కాయలను పోగొట్టును, పగుళ్లను నొప్పిని తగ్గి సుఖమును పొందుదురు.

ఏజంట్లు:— మెసర్సు దాదా అండ్ కో., పి. బి., మదరాసు.

ఎల్లప్పుడు జాంబక్‌నే వాడుడు.

ZAM-BUK

జంతువుల క్రొవ్వు కలియనిది.

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు కోరుకొనే సౌందర్యానికి మూలాధారం ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిసలైన సబ్బు. వేపనూనె చర్మమునకు ఆరోగ్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్

కలకత్తా కెమికల్

MARGO SOAP CONTAINS ACTIVE PRINCIPLE TOILET & MEDICINAL



సువాసనయుక్తమైన

కాస్టర్ ఆయిల్

శ్రేష్ఠమైన శుద్ధి ఆముదముతో తయారు చేయబడి, మంచి వాసన చేకూర్చబడినది.

తలవెంట్రుకలను, అందపరిచి, పోషించి, బాగుపరచును.

BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.

ఏజంట్లు:
ఎల్. దేశాయి గౌండర్ & కో,
41, బందరువీధి, మదరాసు.

Perfumed CASTOR OIL
BENGAL CHEMICAL & PHARMACEUTICAL WORKS LD. CALCUTTA



పత్రికా వార్తలో విలువ

LX NEWS

EMERGENCY BLEND

10 సిగరెట్లు
5 అణాలు

ఇప్పుడు
ఇదివరకుకంటె
బాగున్నవి

WILLS'S
NAVY CUT
MEDIUM CIGARETTES
W.D.&H.O.WILLS, Bristol & London
TRADE MARK

NC/18


Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madars.

# దక్షిణ లెబనాన్ నుంచి బ్రిటిష్ సేనల ఉపసంహారం

## అదనపు సేనల పంపుట అపోహ కారకముగునని ఫ్రాన్సుకు బ్రిటన్ హితవు

### సిరియా లెబనాన్‌లో సంఘర్షణ అనివార్యం?

డమాస్కస్, మే 22: సిరియాలో తమకు సాంస్కృతిక, ఆర్థిక, ప్రాదేశిక అవసరాలున్నాయనీ, అందువల్ల ప్రత్యేక హక్కులు కావాలనీ ఫ్రాన్సు కోరిన కోరికను సిరియా ప్రభుత్వం తిరస్కరించిందని సిరియా పార్లమెంటులో తాత్కాలిక ప్రధాని ప్రకటించినాడు.

దానిమీదట పార్లమెంటులో తీవ్రమైన చర్చజరిగింది. ఫ్రాన్సు సిరియాల సంబంధ బాంధవ్యాల విషయంలో వెంటనే చర్యతీసుకోవాలని సభ్యులు ఒక్కుమ్మడిగా కోరారు. అరబ్బు బలగాల సహాయాన్ని అర్థించారు కూడా.

చర్చలో 20 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. తాత్కాలిక ప్రధాని జమిల్‌మర్దమ్ ఈ విషమపరిస్థితి తటస్థించడానికి దారితీసిన ఘటనలను పేర్కొన్నాడు.

1920 నుంచీ ఫ్రాన్సు సిరియాల మధ్యనున్న సంబంధబాంధవ్యాల చరిత్రను సింహావలోకనం చేసి, మే 4 వ తేదీన ఫ్రెంచి బలగాలు సిరియాలో దిగడాన్ని వివరించాడు. సిరియా ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు ఉద్దేశింపబడిన ఈ దిగుబాటుకు ఆక్షేపణ తెలిపాడు.

కొంతసేపు చర్చ జరిగిన తరువాత మర్దమ్, ఫ్రెంచివారు కోరిన కోరికల సారం తెలిపాడు.

సిరియాలో తమ సాంస్కృతిక, ఆర్థిక, ప్రాదేశిక అవసరాలున్నాయనీ, అందుకోసం తమకు ప్రత్యేక హక్కులుండాలనీ, సిరియాలోని విమానాశ్రయాలూ, లెబనాన్‌లోని రేవులూ తమకు కావాలనీ ఫ్రెంచివారు కోరారట.

సిరియా ప్రభుత్వం లాంఛనంగా ఈ షరతులను నిరాకరించి, పెద్ద రాజ్యాలకు పరిస్థితులను వివరిస్తూ లేఖలు పంపింది.

## ఫ్రిస్కోలోని సిరియా లెబనాన్ ప్రతినిధుల ప్రకటన

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 22: ఫ్రాన్సు సిరియా లెబనాన్లలోకి సేనలను పంపడం రాజకీయంగా ఒత్తిడి, నిర్బంధం కలిగించడానికే నని శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశానికి వచ్చిన సిరియా లెబనాన్ దేశాల ప్రతినిధులు ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఫ్రెంచివారు ఇట్లా చేయడంవల్ల ప్రజలు తిరగబడటం, చాలాచోట్ల శాంతంగా అసమ్మతి ప్రదర్శనాలు చేయటం జరిగినవి, సెనిగలీస్ సేనలు నిరాయుధులైన ప్రజలపై కాల్పులు సాగించి, బీరట్, డమాస్కస్, అలెప్పో మొదలైన అనేక పట్నాలలో చాలామందిని గాయపర్చారనీ, ఈ ఘోరమైన కొట్లాటలవల్ల రెండు దేశాలలోనూ శాంతి అపురూపమై పోయిందనీ ఈ ఘటనలు అరబ్బురాజ్యాల, సమాఖ్యలోని ఇతర రాజ్యాలలో కూడా కదలిక కలిగించినందువల్ల వాళ్లు సమాఖ్య ఒడంబడిక ప్రకారం తాము చేయకలిగినది చేయటానికి సన్నద్ధమగుచున్నారనీ ఆ ప్రకటనలో ఉంది.

"ఫ్రెంచి ప్రభుత్వం ప్రపంచంలో కలిగిన పరివర్తనాన్ని గమనించక, ఒకసొంత విదేశాల స్వాతంత్ర్యాలను నశింపచేసే దురాక్రమణకు స్థానం లేకుండాచేసే చేయడం పసుబలపు నిరంకుశత్వంస్థానే న్యాయ సమ్మతమైన ప్రభుత్వం ఏర్పాటుచేయటం మొదలైన ఆశయాలలో ప్రపంచ చరిత్రలో ఇదివరకు కని విని ఎరుగనట్టి మహా సమావేశం జరుగుతున్నా ఈ పాతకాల పద్ధతులను అనుసరిస్తూండటం చిత్రంగా ఉంది" అని ఆ ప్రకటనలో ఉంది.

### పరిస్థితి విషమించినది

శాన్‌ఫ్రాన్సిస్కోనుంచి సిరియా, లెబనాన్ ప్రతినిధులు సంయుక్తంగా చేసిన ప్రకటనతో పరిస్థితి మరింత విషమించినదని రాయిటరు ప్రత్యేక విలేఖరి లండను నుంచి వ్రాశాడు.

### అమెరికా ప్రభుత్వం హామీ

ఫ్రిస్కో సమావేశంలో పాల్గొంటున్న సిరియా ప్రతినిధి వర్గానికి సిరియా ప్రధాని ... ఆయన రాయిటర్ విలేఖరితో మాట్లాడుతూ, ఫ్రాన్సుగానీ, మరే యితర దేశంగానీ ప్రత్యేక హక్కులను పొందడానికి తాను ఎంత మాత్రమూ అంగీకరించనని అమెరికా ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు చెప్పాడు.

ప్రాచ్యయుద్ధానికి తోడ్పడే బలగాలు తప్ప ఇతర బలగాలేవీ స్థానిక ప్రభుత్వాల అనుమతి లేకుండా సిరియా లెబనాన్లలోకి రావటం లేదని స్పష్టంచేసి, ఫ్రెంచి ప్రభుత్వం ఈ దేశాలలో ప్రత్యేక హక్కులను పొందడానికి ప్రయత్నిస్తోందనీ, కాని ఆ ప్రభుత్వాలు ఒక దేశంపై ఇంకో దేశం అధికారం చెలాయించడానికి అవకాశం ఇవ్వరనీ, అన్నిదేశాలనూ సమదృష్టితో చూడటానికి అవి నిశ్చయించుకొన్నాయనీ, ఈ విధానానికి ఒక్క ఫ్రాన్సు తప్ప మరే దేశమూ అభ్యంతరం చెప్పలేదనీ కూడా సిరియా ప్రధానమంత్రి అన్నాడు.

### ముస్లింలలో కలకలం

ఇదిట్లా ఉండగా ముస్లిములలో కలకలం ఎక్కువైంది. అరబ్బు రాజకీయ నాయకులు పాలస్తీనాలో సానుభూతి ప్రదర్శనలు చేయిస్తున్నారు. అరబ్బు దుకాణాలన్నీ మూయబడినాయి. అరబ్బులు నడుపుతున్న ప్రయాణ సౌకర్యాలుకూడా బందైనాయి.

ఈజిప్టులో ఫరూక్ రాజు పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలిస్తున్నాడు. అరబ్బు సమాఖ్య కార్యదర్శి అజ్జాం బేకున్నూ, సిరియా, లెబనాన్ దేశాల ప్రతినిధుల కున్నూ దర్శనమిచ్చాడు.

### బ్రిటిష్‌దండు ఉపసంహారం

లండన్, మే 23: ఇటీవల దక్షిణ లెబనాన్‌లో ప్రవేశించిన బ్రిటిషు దండును త్వరలో ఉపసంహరించటం జరుగుతుందని తెలుస్తోంది. దురభిప్రాయాలు ప్రబలకుండా చేయాలనే ఈ చర్య తీసుకొంటున్నారట.

సిరియా, లెబనాన్లకు కొత్తగా ఫ్రెంచిసేనలను పంపటం ప్రస్తుత పరిస్థితులలో తప్పకుండా దురభిప్రాయాలకు అవకాశం ఇస్తుందని బ్రిటిషు ప్రభుత్వం ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియచేసిందట.

ఇదిట్లు ఉండగా, జపాన్‌పై యుద్ధానికి మధ్యప్రాచ్యం ఒకస్థావరంగా ఉపయోగపడుతుంది కనుక అందరూ జాగ్రత్తగా ప్రవర్తించటం, ఎవరూ పరిస్థితిని ఉద్రిక్తం కానీయకపోవటం మంచిదని అనుకొంటున్నారు.

### బ్రిటన్‌లో భారతీయుల నిరసన

సిరియా, లెబనాన్లలో ఫ్రెంచిసామ్రాజ్యవాదులు అనుసరిస్తున్న దురాక్రమణ విధానాన్ని ఖండిస్తూ, బ్రిటన్‌లోని భారతీయసంఘాల సమాఖ్యవారు సిరియా, లెబనాన్ దేశాల అధ్యక్షులకు తంతివార్తలు పంపారు.

## అష్టి - చిమూరు నిందితులు

### శ్రీ అనసూయబాయి కళే తంతివార్త

నాగపూరు, మే 22: సెంట్రలు ప్రావిన్సెస్ లెజిస్లేటివ్ అసెంబ్లీ అధ్యక్షురాలున్నూ, పెద్ద నేరస్థుల సహాయ సంఘాధ్యక్షురాలున్నూ అయిన శ్రీమతి అనసూయాబాయి కళే సంగ్రామ విజయోత్సవ దినమున నగరవర్తకుల ఇండియామంత్రికిన్నీ అష్టి-చిమూరు నిందితులను ఈ విజయోత్సవ సమయములో విడుదల చేయవలసిందని తంతిద్వారా విజ్ఞాపనము చేసినది. ఆ వర్తమానము అందినట్లున్నూ, విజ్ఞాపనలో ఉన్న విషయాలను గురించి ఆలోచిస్తున్నట్లున్నూ వేవలు ప్రభువు అంతరంగిక కార్యదర్శి తెలియజేసినాడు.

## ట్రూమన్ నివేదిక

(1-వ పేజీ తరువాయి)

గున్నాయి. అనేక వైద్య కళాశాలలలో చేరు సాయుధ వైద్యులు దళములు ... సమర్థులు. సిబ్బంది మందుగుండు (మందుగుండు సమాగ్రిని) ఇండియాలో నిర్మాణకార్యాలలో నిర్మిస్తున్నారు. సోల్జరులకు కావలసిన తేలికపాటి దుస్తులు ఇండియాలోని మిల్లులందు విరివిగా తయారుచేస్తున్నారు.

చైనా విషయములో ముఖ్యంగా జరుగవలసిన రహదారి రవాణా ఏర్పాటులు. అందుకొరకై 15 వేల అమెరికను మోటారులారీలు క్రొత్త రోడ్డు మార్గములమీదుగా చైనాకు పంపబడుచున్నవి. చైనాకు తైలపుపెట్టెలు వాడ నవసరము ఎక్కువగా కావలసి ఉన్నది.

... కొనసాగింపుగా కొత్తగా నిర్మించిన ట్రక్కులు రోడ్లుకూడా ఉపయోగించుటవల్లను చైనాకు ఎక్కువ సహాయమును సప్లయి చేయుటకు సాధ్యమగుచున్నది.

## భారతదేశము 'ద్రౌపది' అవస్థలో ఉంది

### బాలభటులకు గాంధిజి హితబోధ

మహాబలేశ్వర్, మే 22: మహాబలేశ్వరములో హిందూస్థాన్ స్కౌట్స్ ఎసోసియేషన్ వారికి శిక్షణాలయములో బాలభటులకు ఈసాయంత్రము గాంధీ మహాత్ముడు ఉపన్యసిస్తూ స్వాతంత్ర్యముకోసము విశ్రాంతిలేకుండా పోరాటము సాగించవలసినదని చెప్పినాడు. ఆయన ఇంకా ఈవిధముగా ఉపన్యసించినాడు. "నాకు స్వాగతము ఇస్తూ మీరు పాడిన పాటలో భరతమాతను స్తుతించినారు. అందులో జయము కూరుచినారు. కాని ప్రస్తుత స్థితి జయమునకు ... జయ స్వాగతములు చేయరాదు. ఒకప్పుడు ద్రౌపది స్థితిలో ఉండేదో ఈనాడు భారతదేశము ఆస్థితిలో ఉంది. ఇప్పుడు ఈ సమయములో ఉత్సవాలు చేయవచ్చునా అనే విషయము తీవ్రముగా ఆలోచించవలసి ఉంది. పాడినపాటలో "జయహెూ మహాత్మా" అని పలికినారు. ఈయాత్ర విద్యార్థులను ప్రోత్సాహపరచవలెను. మాస్వామి? స్వాతంత్ర్యము వచ్చేవరకున్నూ విశ్రాంతి లేకుండా పోరాడవలెను. స్వాతంత్ర్యముకోసము పోరాడుటకు యువకులపై సర్వశక్తి ... వారు ఒకకొంత పోరాడుచూ వృద్ధులను నిరుత్సాహీయరాదు." మహాత్ముని మకాము ... మహాబలేశ్వరములో ఉండి ... విశ్రాంతి తీసుకోవలెననే ... జూన్ 5 వ తేదీ వరకున్నూ మహాబలేశ్వరములో ఉండి ఆ తరువాత పంచగని పోవలెనని నిర్ణయించినాడు.

హిందూస్థాన్ స్కౌట్ శిక్షణాలయ జీవనాయకులు ఆయనకు విజ్ఞాపనగా ... గాంధీ ... నాటినాడు.


మంచి లాభాలు

... సంపాదించడానికి నిపుణుల సలహా అవసరము. ఈ విషయములలో మాతో సంప్రదించుడు.

RAMNARAYAN PODDAR & CO.,
Karim Chambers, Hamam St.,
Fort, Bombay.
Tel: "Ramlaami,"
Phone: 31554, 34248.



బాగుచేసి వాడుకోండి...

—అందువల్ల పొదుపుకాగలదు

పొదుపుచేసే ప్రతి పనివల్ల డబ్బు లవాఅవుతుంది.—మిగులుతుంది మీకే. వారాలపాటు, నెలలపాటు ఈ విధంగా పొదుపుచేసుకుంటే చిన్నచిన్న మొత్తాలన్నీ కలిసి ఎంత పెద్దమొత్తం అవుతుందనుకున్నారు? ఈ రోజులలో పొదుపుగా వుండటం మీ విధికృత్యంకూడా. ఎందుకంటారా, సప్లయిలపై చెప్పలేనంత వొత్తిడి కలుగుతూవుంది; వీడలకు ఎన్నో అవసరాలు వున్నాయి. పొదుపుగావుంటే సద్గుణ సంపన్నులయితే, దేశానికి సహాయపడగలరు; ఆర్థికంగా మీరు బాగుపడనూగలరు.

మితవ్యయంతో కొరతను జయించు

చినిగిపోయిన తువ్వాళ్ళు, దుప్పట్లు, 'టేబిల్ క్లాత్'లు మరికొంతకాలం ఉపయోగపడేటట్టు చేసుకోండి.

చినిగిన చొక్కాలను, లాగుల్ని (పైజామాలను), పట్టి ముక్కలు, ... పట్టుకొని, కొత్తవాటికొనవలం తప్పించుకోండి

నాన్నబట్టలు, అమ్మబట్టలు పాతపడినప్పుడు వాటిని చించి, పిల్లలకుకుట్టించండి. అప్పుడవి బాగానే పనికివస్తాయి.

పాత చెప్పులను బాగు చేయించు కోండి గాని, పారవెయ్య వద్దు.

కొత్తగొడుగు కొన వద్దు, పాతదానిని బాగుచేయించండి.

పాత ట్రంకు పెట్టెలను, సూట్‌కేసులను హోల్డాలులను బాగుచేయించండి. కొత్తవి ఖరీదు ఎక్కువ, దొరకవు.

సాధ్యమైనంతవరకు ఏదీకొనవద్దు

ఇండియా ప్రభుత్వపు సమాచారం, బ్రాడ్‌కాస్టింగు శాఖవారి ప్రకటన

A.A.A.-2.



గమనింపుడు ఈ ట్రేడుమార్కు

వార్నీషు మనే కొనుడు. చురుకుగా ఆరునది, చిరకాలము ఉండునది, మంచి మెఱుగు ఇచ్చునది.

DINGHY BRAND COPAL VARNISH

డింగీ బ్రాండు కోపాల్ వార్నీషు

Shalimar

పెయింటు కలర్ & వార్నీషు కంపెని లిమిటెడు.
పోస్టు బాక్సు 150, మదరాసు

హిందూ దేశపు శ్రేష్ఠమైన ... తైలము ... వార్నీషు తయారు చేయబడినట్లు ప్రసిద్ధమైన ... ఫ్యాక్టరీవారు గ్యారంటీ ఇచ్చెదరు

ఏజంట్లు: మెసర్సు. శ్రీపాద నరసింహారావు బ్రదర్సు, కాకినాడ, బెజవాడ, విశాఖపట్నము, అండ్ పాలకొల్.